**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:146 | ఆదివారం డిసెంబర్ 21 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# సైన్సుతో సంప్రదాయ వైద్యం జట్టు కట్టాలి: ప్రధాని మోదీ


ప్రధాని మోదీతో టెడ్రోస్

దిల్లీ: సంప్రదాయ వైద్యానికి అర్హతకు తగ్గ స్థానం ఇంతవరకూ లభించలేదని ప్రధాని మోదీ శుక్రవారం పేర్కొన్నారు. ఈ వైద్యానికి జనబాహుళ్యంలో ఆదరణ, విశ్వాసం పెంపొందాలంటే అది విజ్ఞానశాస్త్రంతో జట్టుకట్టాలని ఆయన అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) సంప్రదాయ వైద్యంపై నిర్వహించిన సదస్సులో మోదీ ప్రసంగించారు. పరిశోధనను బలోపేతం చేయడం, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, విశ్వసనీయమైన నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం ఈ వైద్యానికి ఊతమిస్తాయని పేర్కొన్నారు. “భారత్ ఈ విషయంపై నిరంతరం పనిచేస్తోంది. ఉదాహరణగా అశ్వగంధ ప్రభావాన్ని గురించి మీరు ఈ సదస్సులోనే చూశారు. కోవిడ్ కాలంలో దాని వైద్య ప్రభావం ప్రపంచానికి తెలిసి వచ్చి డిమాండు విపరీతంగా పెరిగిపోయింది” అని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని ఆయుష్‌కు సంబంధించి “మై ఆయుష్” పేరుతో రూపొందించిన సమగ్ర సేవల పోర్టల్‌ను ప్రారంభించారు. ఆయుష్ ఉత్పత్తులు, సేవలకు ప్రమాణంగా నిలిచే ఆయుష్ మార్క్‌ను కూడా ఆవిష్కరించారు. అశ్వగంధ ఔషధిపై పోస్టల్ స్టాంపునూ విడుదల చేశారు.
సంప్రదాయ వైద్యం ఆధునిక జగతి ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయపడగలదని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ పేర్కొన్నారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సంప్రదాయ విజ్ఞానం ఒకదాన్ని మరొకటి పరిపూర్ణం చేస్తాయని భారత్ ప్రపంచానికి చాటిందని ఆయన అన్నారు.

## స్పైస్‌జెట్ ప్రయాణికుడిపై.. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి..!



ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన పైలట్ తనపై భౌతిక దాడికి పాల్పడ్డాడని స్పైస్‌జెట్ విమాన ప్రయాణికుడు అంకిత్ దివాన్ ఆరోపించారు . ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానయాన సంస్థ స్పందించింది.

పేజి 2లో

## శక్తిమంతమైన దేశమైనా సరే..

తమ ఇష్టాలను ఇతరులపై రుద్దొద్దు: జైశంకర్




2లో

## నిర్లక్ష్యంగా మారిన శ్రీఆంజనేయ స్వామి విగ్రహం.

చిన్న వెంకన్న ఆలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు పనితీరు ఇదేనా?

**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 20.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రోజురోజుకి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు.పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి రాష్ట్ర లో ప్రధాన దేవాలయాల్లో మరొక ఒక దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆదాయం బాగానే వస్తుంది. అయితే ఇక్కడ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు .అయితే ద్వారకా తిరుమల గ్రామంలో లక్షలాది రూపాయలతో సుమారుగా 25 సంవత్సరాలు క్రితం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహం ఏర్పాటు చేసినప్పుడు నుండి కనీసం దేవస్థానం అధికారులు విగ్రహం వైపు చూసే అధికారులు లేరు.

పేజి 2లో





## ‘బిఐఈఏపీ’కి ఎన్‌సీవీఈటీ గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి లోకేశ్



2లో

## 21న కేసీఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ కీలక సమావేశం



2లో

## 74% సమస్యల పరిష్కారం.. గొప్ప విజయం



2లో

సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి. చిత్రంలో మంత్రులు పొన్నం, జూపల్లి

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి

## స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర

- ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ
- ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం
- స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

అనకాపల్లి,డిసెంబర్20: 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు.

పేజి 2లో



# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



- ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

విజయవాడ,డిసెంబర్20: రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు.

పేజి 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవు:



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రాష్ట్ర ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి ఉండదని విమర్శించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను తెలంగాణ భవన్‌లో సన్మానించిన ఆయన.. రైతులు యూరియా కోసం యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు.

పేజి 2లో

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించిన రీజినల్ జాయింట్ డైరెక్టర్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ డిసెంబర్ 20**

జమ్మికుంట మండలములోని కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె. సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల గోడలపై వేసిన జాతీయ నాయకుల బొమ్మలను ఆసక్తిగా గమనించి చిత్రాలు వేసిన ఆర్ట్ టీచర్ శ్రీమన్నారాయణను అభినందించారు .8 వ తరగతి ఫిజిక్స్ , పదవ తరగతి మ్యాథ్స్ పాఠ్య బోధనను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాటాడుతూ రోజు పాఠశాలకు రావాలని , ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధతో వినాలని , అందరూ బాగా చదువుకొని పదవ తరగతి లో మంచి మార్కులతో పాస్ కావడమే కాక జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలిని సూచించారు.




అనంతరం పాఠశాలలో జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో హాజరయ్యారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలకు సమతుల ఆహారాన్ని ఇవ్వాలని ఫైబర్, కార్బోహైడేట్స్, ఫ్యాట్స్ ఆహారంలో తగిన పళ్లలో ఉండే విధంగా చూడాలని ఆరోగ్యంగా 'పిల్లలు ఉంటేనే మంచిగా చదువుతారని అన్నారు. అలాగే విద్యార్థులకు ఇంట్లో చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని, ప్రతి నిత్యం పిల్లలను పరిశీలించాలని, వీరికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, పేరెంట్ టీచర్ మీటింగ్ కు తప్పని సరిగా హజరవాలని అన్నారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి. శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## అవగాహన లేని రైతులు వరి కొయ్యకాలు తగుల పెడుతున్నారు

### వ్యవసాయ అధికారులు ఇచ్చే సూచనలను తుంగలో తొక్కుతున్న రైతులు

### గ్రామాలలోని రైతులకు వ్యవసాయ అధికారులు చేదోడు వాదోడుగా ఉండాలి

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 20 డిసెంబర్**





కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలాలలోని ఆయా గ్రామాలలో రైతులు అవగాహన లోపంతో వరి కోయ్యలు తగుల పెడుతున్నారు.
పలుమార్లు జిల్లా వ్యవసాయ అధికారులు గ్రామాలలోని రైతులకు వరి కొయ్యలు కాల్చవద్దని తగు సూచనలు చేసినప్పటికినీ వారి అవగాహన లోపంతో ఇంకా వరి కొయ్యకాలు తగులు పెడుతూనే ఉన్నారు.
వరి కోయ్యలను తగలబెట్టడం ద్వారా భూసారం కోల్పోయి పంట దిగుబడి తక్కువగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని వ్యవసాయ అధికారులు చెబుతూనే ఉన్నారు.
వరి కొయ్యకాలను బావి కాలువ నీళ్లతో తడిపి బురదమయం చేస్తేనే భూసార నిక్షేపాలు పెరిగి పంటలు ఎక్కువ మొత్తంలో పండే అవకాశాలు ఉన్నప్పటికీని రైతులు కార్యాచరణ రూపం దాల్చడం లేదని అధికారులు వాపోతున్నారు.
ప్రతి ఏటా ఖరీఫ్, రబీ కాలంలో రెండు పర్యాయాలు రైతులకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తేనే ఫలితం ఉంటుందని పలువురు వక్తలు కోరుతున్నారు.
దేశానికి అన్నం పెట్టే రైతు ఎప్పుడూ ధనికుడిగా ఉండడానికి వ్యవసాయ అధికారులు తగు సూచనలు చేస్తూ చేదోడు వాదోడుగా ఉండాలని మేధావులు, వక్తలు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

## నిర్లక్ష్యంగా మారిన శ్రీఆంజనేయ స్వామి విగ్రహం.

మొదటి పేజీ తరువాయి



ఈ ద్వారకాతిరుమల్లో ఆలయం ఈవోగా ఎంతమంది వచ్చినా గాని ఆ విగ్రహం మరి భక్తులు మెచ్చుకునే విధంగా ఎప్పుడు తీసుకొస్తారనేది వేచి చూడాలి భక్తులు ప్రశ్నిస్తున్నారు .ప్రస్తుతం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భక్తులు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని భక్తులు మండిపడుతున్నారు.అయితే విగ్రహం చుట్టూ ఉన్న పరిసరాలు పిచ్చి మొక్కలతో అడవిలాగా తయారైంది.విగ్రహం చుట్టూ చెట్లు పెరగటంతో పూర్తి విగ్రహం కనబడకుండా పోయింది.శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు సందర్శికులు అక్కడ ఆగి మరి విగ్రహం దగ్గర ఫోటోలు దిగేందుకు ఆశగా చూసేవారు. ఇప్పుడు పరిస్థితి అక్కడ ఒకప్పుడు విగ్రహం ఉండేది .ఇప్పుడు ఎక్కడ ఉందని భక్తులు గ్రామస్తులు అడిగే పరిస్థితి ఏర్పడింది.అయితే ప్రస్తుతం ఆలయం ఈవో సత్యనారాయణమూర్తి ఎందుకని మౌనంగా ఉన్నారు. అనేది వేచి చూడాలి ఎన్నో విమర్శలు వచ్చిన కొన్ని పత్రిక కథనాల్లో వచ్చి ఉన్నా గాని ఆలయం ఈవోకి పై అధికారులు పెద్దపీట వేస్తున్నారని మరికొన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయ ఈవో పూర్తిగా ఆలయాన్ని పట్టించుకోవడం మానేశారని మరొక పది రోజుల్లోనే నేను వెళ్ళిపోతానని నాకెందుకులే పట్టించుకోవడం మానేశారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. కనీసం ఆంజనేయ స్వామి విగ్రహానికి రంగులు వేసిన దాఖలాలు ఎక్కడ లేకుండా పోయినయని ప్రధాన దేవాలయం లో దక్షిణగాలిగోపురానికి మొక్కలతో దర్శినిస్తున్నాయి.ఇప్పటికే గ్రామస్తులు దేవదాయ శాఖ కమిషనర్ వారికి అర్జీలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో లోపం ఏమైనా ఉన్నదా ఈవో పూర్తి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు గ్రామస్తుల .

# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

మొదటి పేజీ తరువాయి

పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవు:

మొదటి పేజీ తరువాయి

రైతులకు దుకాణాలలో యూరియా ఇవ్వలేని ప్రభుత్వం.. యాప్‌లో ఇస్తానంటోందని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ చేతగానితనానికి 'యూరియా యాప్' ఒక నిదర్శనమని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎప్పుడూ ఎరువుల కోసం రైతులు క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి రాలేదన్నారు. కాంగ్రెస్‌కు 66శాతం సర్పంచి స్థానాలు నిజమైతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్, భాజపా రెండు పడవలపై ప్రయాణిస్తున్నారని, ఆ రెండు పార్టీలు పూర్తి అవగాహనతో పనిచేస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు.

# వారిని హెచ్చరిస్తున్నా..

2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు."ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడు. వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

# 21న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం.

# 74% సమస్యల పరిష్కారం.. గొప్ప విజయం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజావాణి వంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని.. దీనికి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 74 శాతం పరిష్కారం కావడం గొప్ప విజయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి రెండో వార్షికోత్సవ సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాలన ప్రజల కోసమేనని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ప్రజావాణి ప్రారంభం అని ఉప ముఖ్యమంత్రి భట్టి వివరించారు. ప్రజల సమస్యలు విని.. పరిష్కరించడానికి వారానికి రెండు రోజులు (ప్రతి మంగళ, శుక్రవారాలు) క్రమం తప్పకుండా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. వాటిలో 74% సమస్యలు పరిష్కారమైనట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిబద్ధతతో పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి ఉద్యోగులు ప్రయత్నం చేయకపోతే ఈ స్థాయిలో విజయం సాధ్యం కాదన్నారు. పెండింగులో ఉన్న మిగిలిన అంశాలనూ పరిష్కరించే అవకాశం ఉందన్నారు. సుపరిపాలనా కేంద్రం సహకారంతో దీనికోసం రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. గతంలో పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించి ప్రజల కోసం కనీసం ప్రజాభవన్ గేట్లు తెరవని వారు కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నామని ఇప్పుడు విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుందని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణి విజయగాథలు వింటుంటే సిబ్బంది ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నారో వివరించి అభినందించేందుకే తాను ఈ సమావేశానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర సంస్థలు, వ్యవస్థలు ప్రజల కోసం ఉపయోగపడాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఏమాత్రం భయం లేకుండా వచ్చి.. వారి సమస్యలు చెప్పుకొనేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఆశీర్వదిస్తే వాటి పరిష్కారంలో మరింత ముందుకు వెళతామని భట్టి పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు స్పందించి పరిష్కరించడంలో ప్రభుత్వ శాఖల్లో గృహనిర్మాణశాఖ మొదటి స్థానంలో నిలిచింది. ఇందుకు కృషి చేసిన ఆ శాఖ ఎండీ గౌతమ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజావాణి నోడల్ అధికారిణి దివ్యా దేవరాజన్‌లు శుక్రవారం అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.

## స్పైస్‌జెట్ ప్రయాణికుడిపై.. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి..!

మొదటి పేజీ తరువాయి

పైలట్‌ను విధుల నుంచి తొలగించినట్లు ప్రకటించింది. దిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 1లో ఈ ఘటన జరిగింది.
అంకిత్ పోస్టు ప్రకారం.. 'నాలుగు నెలల కుమార్తెతో సహా కుటుంబంతో కలిసి స్పైస్‌జెట్ (%జూఅఎవజీవ%) విమానంలో ప్రయాణించేందుకు దిల్లీ ఎయిర్‌పోర్టుకు వచ్చాం. సిబ్బంది ఉపయోగించే సెక్యూరిటీ చెక్-ఇన్ లైన్‌లో వెళ్లాలని నాకు అక్కడున్నవారు సూచించారు. ఈ క్రమంలో తాము ఉన్న క్యూలోకి కొందరు మధ్యలో దూరిపోవడంతో.. వారిని ప్రశ్నించాను. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ వీరేందర్ కూడా అలాగే చేయడంతో.. అతడిని కూడా ప్రశ్నించా. ఈ క్రమంలో అతడు నాపై దుర్భాషలాడాడు. అనంతరం మా మధ్య వాగ్వాదం జరిగింది. సంయమనం కోల్పోయిన పైలట్ నాపై భౌతిక దాడికి పాల్పడ్డాడు' అని ఆరోపించారు. ఈ పోస్టుకు తన ముఖంపై రక్తపు మరకలతో ఉన్న ఫోటోను కూడా అంకిత్ పంచుకున్నారు. పైలట్ చొక్కాపై ఉన్న రక్తపు మరకలు కూడా తనవేనని వెల్లడించాడు. తన ఏడేళ్ల కుమార్తె ఈ ఘటనతో చాలా భయపడిందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఘటన ఇక్కడితో వదిలేసేలా ఓ లేఖ రాయాలంటూ తనపై ఒత్తిడి తెచ్చారన్నారు. దీనికి దిల్లీ పోలీసులను ట్యాగ్ చేశారు.
కీడు చేశానన్న భావన అపరాధ భావోద్వేగానికి హేతువు
ఇక, ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ స్పందించింది. పైలట్ విచక్షణారహిత ప్రవర్తనను ఖండిస్తున్నట్లు తెలిపింది. సంబంధిత ఉద్యోగిని తక్షణమే విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై దర్యాప్తు అనంతరం అతడిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. తమ సంస్థ ఉద్యోగులు ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉండేలా చూసేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది.

# శక్తిమంతమైన దేశమైనా సరే..

మొదటి పేజీ తరువాయి

శక్తిమంతమైన దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దడం సరికాదని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. ప్రపంచీకరణ మన ఆలోచన, పనివిధానాల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు . శనివారం మహారాష్ట్ర పుణెలోని సింబయోసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ)లో జరిగిన స్నాతకోత్సవంలో కేంద్రమంత్రి మాట్లాడారు.
ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, అనేక అధికార కేంద్రాలు ఉద్భవించాయని మంత్రి పేర్కొన్నారు. "అధికారం అనేదానికి ఎన్నో అర్థాలు ఉంటాయి. వాణిజ్యం, మిలిటరీ, ఇంధనం, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా ఇవి మారుతుంటాయి. ఈ అధికారం ఏ ఒక్కదేశానికి పరిమితం కాదు. ఈ విషయాన్ని గ్లోబల్ పవర్స్ గుర్తించాల్సిన అవసరం ఉంది. ఎంత శక్తిమంతమైన దేశమైనా సరే.. తన ఇష్టాలను ఇతరులపై రుద్దలేదు. అంతేకాకుండా ప్రపంచ దేశాల మధ్య సహజమైన పోటీ ఉంది." అని మంత్రి పేర్కొన్నారు. ఇక భారత్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు తయారీ రంగంలో దూసుకువెళ్లాల్సిన ఆవశ్యకతను గుర్తుచేశారు.
ఇదిలా ఉంటే.. ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఇరు పక్షాల మధ్య చర్చలు జరుగుతుండగానే భారత వస్తువులపై టారిఫ్‌ను రెట్టింపు చేసి 50 శాతానికి ట్రంప్ చేర్చిన సంగతి తెలిసిందే. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ దిగుమతులపై భారత్ పన్నులు తగ్గించాలని అగ్రరాజ్యం కోరుతోంది. అందుకు ఇండియా ఒప్పుకోవడం లేదు. ఆ నేపథ్యంలోనే టారిఫ్‌లను ట్రంప్ ఆయుధంగా వాడుకుంటున్నారు.

## 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి

మొదటి పేజీ తరువాయి

రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గాడర్గన్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎలాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎలాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరంనీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## 'బీఐఈఏపీ'కి ఎన్‌సీవీఈటీ గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలోని 'బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్' .. ఎన్‌సీవీఈటీ (నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్) నుంచి గుర్తింపు పొందడం రాష్ట్రానికి గర్వకారణమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. దేశంలోనే తొలిసారి ఒక స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డుకు ఎన్‌సీవీఈటీ గుర్తింపు లభించడం విశేషమని తెలిపారు. దీంతో వృత్తి నైపుణ్యాలకు జాతీయ స్థాయిలో సర్టిఫికేషన్ అందించే అవకాశం కలుగుతుందని వెల్లడించారు. తొలి దశలో సెరికల్చర్ టెక్నీషియన్ అర్హతకు అనుమతి లభించిందన్నారు. ఇది యువత భవిష్యత్‌కు, ఉద్యోగ అవకాశాలకు దారి తీస్తుందని వ్యాఖ్యానించారు. విద్యతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇచ్చే పాలన దిశగా ఇది కీలక ముందడుగు అని వివరించారు.

# రోడ్డు భద్రతా వారోత్సవాలను జయప్రదం చేయండి

**•మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు**

జన సముద్రం న్యూస్, కోహెడ, డిసెంబర్ 20:
(కోహెడ ప్రసాదరావు)

రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కే.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లతో శనివారం విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.




గత సంవత్సరం తెలంగాణ లో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా ,7949 మరణాలు జరిగాయని ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిరక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్ గా ఉంటారు. ఇందులో రవాణా శాఖ , ఆర్టీసీ , విద్యా శాఖ అధికారులు , పోలీస్ , ట్రాఫిక్ , ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో ,పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలకు జనవరి 26 న ప్రశంస పత్రాలతో సత్కరించారు. పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. స్క్రాపింగ్ పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్ , వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని , వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధాలను ఉల్లగించే వారికి చలానా లు , వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చు.. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుంది దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడును. రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల్ క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2025 లో రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేయటం ద్వారా జాతీయ రహదారి మంత్రి నితిన్ గడ్కరీ చేత అభినందనలు పొందామని చెప్పారు. 2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు , వాక్ థన్ పరుగులు , రంగోలి ముగ్గుల పోటీలు , రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు , ఆరోగ్య శిబిరాలు , రక్తదాన శిబిరాలు ,మోటార్ సైకిల్ చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్‌కు చిన్న సీట్ బెల్ట్‌ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు – సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై ఎన్. సి. సి. బృందాల ద్వారా అవగాహన ,ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన ,స్థానిక రేడియో మరియు సిటి కేబుల్స్‌లో రోడ్డు భద్రత చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్‌లు మరియు వీడియోలు ,హోర్డింగ్‌ల ద్వారా అవగాహన ,కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్‌లు, డిస్‌ప్లేలు మరియు అనౌన్సర్‌ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక–ప్రమాదకర కారిడార్లు ,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలి.అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలి.రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఐఏఎస్ లు , ఐపీఎస్ లు , ఆర్టీఏ మెంబర్లు ,నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ ,పోలీస్ ,ఆర్టీసీ ,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.చీఫ్ సెక్రెటరీ కే.రామకృష్ణ రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు.సిద్దిపేట కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హైమావతి. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పోలీస్, రవాణా, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే మరియు విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 1 జనవరి 2026 నుండి 31 జనవరి 2026 వరకు జిల్లా వ్యాప్తంగా వాహనదారులకు డ్రైవర్లకు విద్యార్థులకు సాధారణ ప్రజానీకానికి అవగాహన కలిగేలా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని అందుకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కుశాల్కర్, ఏసీపీలు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ భవభూతి, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే మరియు రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాకీ పీ.వి. పేరు పెట్టండి

**•సీఎం, మంత్రి పొన్నం లకు పిడిశెట్టి వినతి**

జన సముద్రం నియోజకవర్ డిసెంబర్ 20: (కోహెడ ప్రసాదరావు)

భారత మాజీ ప్రధాని, భారతరత్న పీ.వీ నరసింహారావు పేరు వరంగల్ జిల్లా కీ నామకరణం చేయాలని, డిసెంబర్ 23న, పీవీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వం ప్రకటన చేయాలనీ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు విజ్ఞప్తి చేశారు.





రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ కు ఈ మేరకు ఆయన వినతి పత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ గొప్ప రాజనీతిజ్ఞుడని, దార్శనికుడని అన్నారు.పి.వి పరిపాలన దక్షుని గా పేరు తెచ్చుకున్నారని, సాహితీవేత్తగా సాహిత్యాన్ని ప్రేమించారని,అలాగే దేశ ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి,మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్ళపాటు నడిపించి అపర చాణక్యుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు.సరళీకృత ఆర్థిక విధానాలు అమలు ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి ని పరుగులు పెట్టించారని,విద్యాభివృద్ధికి శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి, అలాగే పెద్ద ఎత్తున యువత కు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. పివి స్వగ్రామం హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం వంగర కావడం మన అందరికి ఎంతో గర్వకారణమని అన్నారు. పీవీకి హుస్నాబాద్ నియోజకవర్గం తో ఎంతో అనుబంధం ఉందని, దక్షిణాది రాష్ట్రాల నుండి తొలి ప్రధానిగా కీర్తిప్రతిష్టలు తెచ్చారని అన్నారు. కేంద్రంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా పనిచేసి ఇతర దేశాలతో వివిధ రకాల రాజకీయ,వాణిజ్య సంబంధాలను పటిష్టం చేశారని పేర్కొన్నారు.పీవీ పుట్టి పెరిగిన వరంగల్ జిల్లాకీ పీవీ నరసింహారావు జిల్లా గా నామకరణం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు రాజు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో పీవీ నరసింహారావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హత్యా యత్నం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**•డిమాండ్ చేసిన బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కోట్ పల్లి (డిసెంబర్ 21)



విකారాబాద్ జిల్లా కోట్పల్లి నూతన సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామి పై గురువారం నాడు అర్ధరాత్రి సమయంలో హత్యాయత్నం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు శు భప్రధ్ పటేల్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అత్యంత వెనుకబడిన జంగమ కులానికి చెందిన వారు సర్పంచ్ గా గెలిచి ప్రమాణం స్వీకారం చేయకముంధే ఇలా హత్య యత్నం చేయడం చాలా బాధకరమైన విషయం అని దీనికి కారకులైన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని గతంలో కూడా సంగయ్య పై భౌతిక దాడులకు, బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులే గత అర్ధరాత్రి సమయంలో దాడి చేయించి ఉంటారని సంగయ్య కుటుంబ సభ్యులకు అనుమానంగా ఉందని దీనిపైన పూర్తి స్థాయిలో విచారించి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోని కోట్పల్లి గ్రామంలో శాంతిభద్రతలు కాపాడాలని ఆయన పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని యశోధ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సంగయ్య ను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# రెండో సాధారణ ఎన్నికలు విజయవంతం

**జిల్లా ఎన్నికల అధికారి వీరబుచ్చయ్యకు సన్మానం**

జన సముద్రం న్యూస్ : డిసెంబర్ 20 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )



గ్రామ పంచాయతీల రెండో సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా అదనపు జిల్లా ఎన్నికల అధికారి వీరబుచ్చయ్యను ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం క్రమబద్ధంగా సాగేందుకు ఆయన అందించిన సమర్థ నాయకత్వం, మార్గదర్శకత్వానికి గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారుల సమన్వయం, బాధ్యతాయుత విధి నిర్వహణ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

**వేర్వేరుగా పరామర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఎమ్మెల్సీ చీఫ్ వీప్ మహేందర్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కోట్ పల్లి (డిసెంబర్ 21)





కోట్ పల్లి మండల కేంద్రంలో దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన కోట్ పల్లి సర్పంచ్ జంగం బసమ్మ భర్త జంగం సంగయ్య హైదరాబాద్ లో హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, వెర్వేరుగ పరామర్శించారు. వైద్యులతో సంగయ్య ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసి,మెరుగైన వైద్యం అందించే విధంగా చూడాలని వైద్యులకు సూచించారు.అనంతరం దాడికి గల కారణాలు స్థానిక నాయకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన వారిని త్వరలోనే గుర్తించి కఠినంగా శిక్ష పడే విధంగా చూడాలని పోలీస్ అధికారులతో మాట్లాడటం జరిగిందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు.వారి వెంబడి వికారాబాద్ డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారసింగ్,సంగయ్య కుమారుడు శేఖర్,స్థానిక నాయకులు ఉన్నారు.

# మేధస్సుకు చెస్ ఉత్తమ ఆయుధం

**విజేతలకు బహుమతులు ప్రధానోస్తవం చేసిన ఆర్బీఎల్ ఎండీ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (డిసెంబరు 21)




తాండూర్‌లో నిర్వహించిన తాండూర్ చెస్ చాంపియన్‌షిప్%-%2025 పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్బీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సరళ రెడ్డి మాట్లాడుతూ,చెస్ ఆట మేధస్సు వికాసానికి,ఏకాగ్రత పెంపొందించేందుకు అత్యంత ఉపయోగకరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్,హిందూ ధార్మిక పరిషత్ సంయుక్తంగా నిర్వహించాయి.

# హన్మంత్ రావు దేశ్ ముఖ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ చీఫ్ వీప్ మహేందర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (డిసెంబరు 21)



యాలాల్ మండల పర్యటన లో ఉన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జుంటుపల్లి గ్రామానికి చెందిన హన్మంత్ రావు దేశ్ముఖ్ స్వర్గస్తులైన విషయం తెలియగానే జుంటుపల్లి లోని వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి హనుమంతరావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వారు గతంలో రామస్వామి దేవాలయానికి చైర్మన్ చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.హన్మంత్ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.వారి వెంట రాష్ట్ర టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్,మాజీ సర్పంచులు రాఘవేందర్ రావు,వెంకట్ రెడ్డి, నాయకులు పార్థసారథి రావు, రవీందర్ రావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవీందర్, మాజీ సర్పంచ్ కేశవ్ రావు,భగవాన్ మరియు తదితరులు ఉన్నారు.

# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

•రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 20, 2025:





రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ, రోడ్లు భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డి. జి. పి. మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మాసోత్సవాలు - 2026 లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.టి.సి., రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించాలని, రోడ్ సేఫ్టీ వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు రహదారి భద్రత నియమాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, అవాంచిత రోడ్డు ప్రమాదాలు నివారించేలా కృషి చేయాలని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాల వల్ల రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రహదారి భద్రత కొరకు, రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భద్రతా నియమాలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, కొత్త సంవత్సర వేడుకలు దృష్ట్యా డిసెంబర్ 31 రోజున స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దాయిపేట శ్రీ ఎల్లమ్మ మాత జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (డిసెంబరు 21)





శుక్రవారం రోజున యాలాల్ మండల్ ముద్దాయిపేట గ్రామంలోని శ్రీ జగన్మాత ఎల్లమ్మ తిరుణాల జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చైర్మన్ మహేందర్ రెడ్డిని సన్మానించి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమములో వారితో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవీందర్,సర్పంచ్ రుద్రమణి రాజప్ప,ఉప సర్పంచ్ శివకుమార్,దేవాలయ కమిటీ చైర్మన్ దేవరగారి రాములు, నాయకులు మాజీ సర్పంచ్ కేశవ్ రావు, భగవాన్,రమేష్ కుమార్,గోపాల్,నర్సింలు, ఆరీఫ్,వహీద్,రమేష్,ఆసిఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో నార్కోటిక్ డాగ్ తో ప్రత్యేక తనిఖీలు:

•మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 20



మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వ్యాప్తిని అరకట్టేందుకు నార్కోటిక్ డాగ్ సహాయంతో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, ఎఫ్ ఆర్ ఓ సెంటర్, నెహ్రూ సెంటర్,ఎమ్మార్వో సెంటర్ తో సహా పట్టణంలోని దాబాలు, పాన్ షాపులు, టీ కొట్టులు, కిరాణా షాపులు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం పట్టణంలో డ్రగ్స్, గంజాయి మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు పాన్ షాపుల్లో లేదా ఇతర ప్రదేశాల్లో విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమంగా రవాణా చేసిన లేదా నిల్వ ఉంచిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రజలు కూడా ఈ విషయంలో భాగస్వాములు కావాలని పిల్లలు, యువకుల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది శివరాజ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆర్.జె.డి

## విద్యార్థులతో మమేకమై బోధనలో సఫలీకృతం కావాలి

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 20 డిసెంబర్







కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట మండలంలో ప్రాథమిక స్థాయిలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆర్.జె.డి సత్యనారాయణరెడ్డి ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయిలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎస్. టెస్ట్ ల గురించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈ కాంప్లెక్స్ సమావేశంలో చర్చించిన విషయాలను తరగతి గదిలో విద్యార్థులకు అందించి వారిని కనీస అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్ కమ్స్) సాధించుటకు కృషి చేయాలని సూచించడం జరిగింది.

విద్యార్థుల స్థాయికి దిగజారి విద్యార్థులతో మమేకమై బోధనలో సఫలీకృతం కావడమే ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం అని తెలిపారు.

ముందస్తు ప్రణాళికతో బోధనకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సంసిద్ధులై ఉండాలని సూచికలు చేశారు.

ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు, ఆర్.పి. లు రజాక్ పాషా, నాగరాజు, సరిత, ప్రవీణ, రాహుల్ మరియు ప్రధానో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయాలి - టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 20




ఈ నెల 28, 29 తేదీల్లో జనగాం పట్టణంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని లిటీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు నీలం సైదారావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రుపాలెం నందు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ, జనగాంలో జరిగే ఈ రాష్ట్ర స్థాయి విద్యా సదస్సులో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయులు%-%ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, పీఆర్సీ, డీఏలు వెంటనే అమలు చేయాలి వంటి అనేక కీలక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.

సదస్సుకు ముందు జనగాం పట్టణంలో మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభ సభకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షత వహించనున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, విద్యా సెక్రటరీ నికోలస్ గారు , మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, సీఐటీయూ నాయకులు వీరయ్య, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట, ఇతర రాష్ట్ర నాయకత్వం పాల్గొననున్నట్లు వెల్లడించారు.

ఈ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలను విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం హెచ్ఎం జీవి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు నీలం సైదారావు, ఆర్. భరత్ కుమార్, నాగరాజు, రవికుమార్, నందిని, నాగమణి, సుబ్బరామరాజు, రామకృష్ణ, మురళి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 29వ తేదీ నుండి ప్రజావాణి యధాతథం,

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 20, 2025:

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని, ఈ కారణంగా ఈ నెల 22వ తేదీ సోమవారం రోజున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తూ ఈ నెల 29వ తేదీ నుండి యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు,



# ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 20






మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దాసు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దాసు రాజు మాట్లాడుతూ జాబ్ మేళాకే విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు యువకులు గృహిణిలు ఈ ఉద్యోగ సద్వినియోగం చేసుకోవాలి. ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనేది భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో విస్తరించింది. వారి దగ్గర వివిధ రకములైన ఉపాధి శిక్షణలు ఉన్నాయి కాబట్టి నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉండాలి అని ప్రిన్సిపాల్ రాజు అన్నారు.

జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ మా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. కార్ మెకానిక్, షోరూమ్ హెల్పర్స్, ఫుడ్ ప్రొడక్షన్, కంప్యూటర్ డేటా ఎంట్రీ వంటి ఉద్యోగ అవకాశాల కోసం ఉన్న ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ కోర్సు వివరాలు రెండు నెలలు శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు 100% చూపిస్తున్నాం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృత్తి విద్యా కోర్స్ నందు ఉద్యోగ అవకాశాల వేదికలో హైదరాబాద్ సెంటర్ శిక్షణ నిపుణులు భాను ప్రకాష్, సామాజిక మాధ్యమాల నిర్వహకులు హరి, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను

- పలు ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్.జె.డి
- జమ్మికుంట ఉన్నత పాఠశాలలో రిజిస్టర్ లను, రికార్డులను పరిశీలన చేసిన ఆర్జెడి

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 20 డిసెంబర్**

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలను వరంగల్ ఆర్జేడి కె.సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలో గల గణిత ల్యాబ్ ను బోధనా సామాగ్రిని విద్యార్థినీ, విద్యార్థుల కృత్యాలను (ఆక్టివిటీ) తయారుచేసిన టి.ఎల్.ఎం.(బోధన సామాగ్రిని) ప్రత్యేకంగా






తిలకించారు. విద్యార్థులు తయారుచేసిన గణిత బోధన సామాగ్రిని చూసి విద్యార్థుల ప్రతిభా పాఠవాలను ఆర్.జె.డి గుర్తించి అబ్బుర పోయారు. సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశ బోధన పరిశీలించారు. నెలవారీ విషయ ప్రణాళికలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబుకు, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విధిగా లైబ్రరీ (గ్రంథాలయం) ని విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా సూచన చేశారు. విధిగా ఒక గంట సమయాన్ని గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులు పఠించే విధంగా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గణితం సబ్జెక్టు లో ఖాన్ అకాడమీకి అనుగుణంగా విద్యా లక్ష్యాలను సాధించాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే పౌష్టికమైన ఆహారం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించే విధంగా చూడాలని తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రత వాతావరణంలో ఉండే విధంగా చూడాలని సిబ్బంది కి తగు సూచనలు చేశారు. రిజిస్టర్లు, రికార్డులు తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు పై ఆర్.జె.డి. వరంగల్ కె.సత్యనారాయణ రెడ్డి సంతృప్తి చెందారు.

# హుజురాబాద్ ఎంఈఓ పై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు

- విద్యార్థుల హక్కులను హరించిన హుజురాబాద్ ఎంఈఓ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ డిసెంబర్ 20**

హుజురాబాద్ మండల విద్యాధికారి పై మానవహక్కుల కమిషన్ (హెచ్ ఆర్ సి) కి రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండల విద్యాధికారి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించవలసిన గణితం ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి గారిని తన కార్యాలయ అవసరాల కోసం వాడుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యా హక్కును దూరం చేశాడని



విద్యార్థులకు కీలకమైన గణితం విద్యను దూరం చేసి వారి హక్కులను హరించాడు అని మండిపడ్డారు. ఇట్టి విషయమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజావాణి లక్ష్యం నీరు గారుతుందని ఇదే విషయమై ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య వరంగల్ కి మరియు కమిషనర్ మరియు సంచాలకులు పాఠశాల విద్య డైరెక్టర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వినతులకు విలువ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే హుజురాబాద్ మండల విద్యాధికారిని మరియు పాఠాలు బోధించకుండా జీతాలు పొందిన ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు .ఎట్టి పరిస్థితుల్లో వారి ఇరువురిని సస్పెండ్ చేసేంతవరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తానని ఇట్టి విషయంపై త్వరలో న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయిస్తానని తెలియజేశారు.

# హత్యాయత్నం చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ఎస్పికి వినతి

- సంగయ్య స్వామిని పరామర్శించిన తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్
- కోట్ పల్లి సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామి పై గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధాడి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కోట్ పల్లి (డిసెంబర్ 21)**

కొట్ట్ పల్లి మండల కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో హత్యాయత్నానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స





పొందుతున్న కోట్ పల్లి సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామిని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ఈరోజు పరామర్శించి కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు. సంగయ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి మెరుగైన వైద్యం అందిచే విధంగ చూడాలని వైద్యులని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీనీ కోరారు. అలాగే సంగయ్య స్వామి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# గ్రామాల అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తా..

- హుజూరాబాద్ పర్యటనలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వ్యాఖ్యలు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ డిసెంబర్ 20**

రాజకీయ బిక్ష పెట్టిన హుజురాబాద్ గడ్డ రుణం తీర్చుకుంటానని, ఎమ్మెల్సీ నిధుల్లో నుంచి 80 శాతం వరకు నిధులను కేటాయించి హుజురాబాద్ ప్రాంత గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో శనివారం ఆయన పర్యటించారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. హుజురాబాద్ మండల సర్పంచులను పలువురిని ఆయన అభినందించి, శాలువాలతో సత్కరించారు.






ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా కార్యాలయం తెరిచి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభంజనాన్ని అడ్డుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని, వాటిని ప్రజలు తిప్పి కొట్టి కాంగ్రెస్ సిద్ధాంతాల వైపే నిలిచారని అన్నారు. పంచాయతీ ఎన్నికలల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఓడించేందుకు విశ్వప్రయత్నాలు చేశాయని అన్నారు. రెండు పార్టీలు కలిసి 40 గ్రామపంచాయతీ స్థానాలు గెలిస్తే, కాంగ్రెస్ ఒంటరిగా 31 స్థానాలను గెలిచిందన్నారు.
మరో 15 మంది కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, గెలిచిన అభ్యర్థులు బీజేపీ, బీఆర్ఎస్ అని చూడకుండా సమానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని, పరిపాలన కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లోనూ.. అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినట్లు, ఇంటిగ్రేటెడ్ మాడల్ స్కూళ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలను సమర్థవంతంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు.
ఇది కాంగ్రెస్ చిత్తశుద్ధి అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు సొంత లాభం కోసం పనిచేస్తాయని, కాంగ్రెస్ పార్టీ ప్రజల బాగుకోసం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా ఉండి హుజూరాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తన తుగా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హామీ

# కాంగ్రెస్ పార్టీ మన్నె వారి పంపు నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నిక..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి మండలంలోని మన్నెవారిపంపు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటి ని మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, టీపీసీసీ డెలికేట్ తంగళ్లపల్లి రవి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగ బోయిని రాంబాబు, ఉపాధ్యక్షులు గ గుండ్ల సందీప్ రెడ్డి, అంకర్ల కిషన్ , ప్రధాన కార్యదర్శులుగా గంగదేవి కొండల్, మేడబోయిన జహంగీర్, కార్యదర్శులు ఎల్లమల రామ కృష్ణ రెడ్డి, మేడబోయిన మధు, సంయుక్త కార్యదర్శులు మల్లెబోయిన జంగయ్య, బోయిని రాజు కోశాధికారులుగా జూపల్లి మహేష్, బోయిని సాయి కిరణ్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లొ గుండ్ల నర్సి రెడ్డి, గుజ్జ వెంకటేశం,ఏంపల్ల జగ్గారెడ్డి, గంగదేవి రవి, బోయిని నర్సింహా, చిలుకూరి కొండల్ రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఈ రబీ సీజన్లో తమ పంట అవసరాలకు కావలసిన యూరియా మొబైల్ యాప్ ( ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ ప్రతి ఒక్కరూ చేసుకోండి......

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





రైతులు ఈ రబీ సీజన్లో తమ పంట 1అవసరాలకు కావలసిన యూరియా కొరకు మొబైల్ యాప్ ( ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్)ద్వారా మీకు దగ్గరలోని ఫెర్టిలైజర్ షాప్ లలో బుక్ చేసుకొనడానికి మాత్రమే అవకాశం కలదు. కావున రైతులందరూ తప్పని సరిగా ఆప్ ద్వారా బుకింగ్ చేసుకొనవలసినదిగా తెలుపుతూ రైతులందరికీ ఈ విషయంలో అవగాహన కల్పించాలని ఏఈఓ పంచాయతీ సెక్రటరీ జిపిఓ కు ఈ సమావేశం ద్వారా తెలుపబడినది. ఈ సమావేశం లో ఆర్ డి వో కృష్ణారెడ్డి భువనగిరి,తాసిల్దార్ అంజిరెడ్డి ఎంపీడీవో శ్రీనివాస్ మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్య క్షేత్రం భద్రాద్రిలో అత్యంత వైభవంగా ప్రారంభమైన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు, దశావతారమహోత్సవాలు.

## ఉత్సవాలలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 20 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు దశావతార మహోత్సవాల సందర్భంగా పుష్య శుద్ధ పాడ్యమి శనివారం దివ్య క్షేత్రం భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని మత్స్యావతార రూపంలో అలంకరించారు. భక్తుల దర్శనార్థం వైకుంఠ ద్వారం ఎదురుగా ఉన్న కళ్యాణ మండపం వద్ద స్వామి వారిని వేంచేయింపజేశారు. స్థానికులు అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి నగరసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు పాల్గొనగా, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దామోదర్ రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా దశావతారాలను దర్శించుకున్న వారికి నవగ్రహ దోషాల నుండి విముక్తి లభిస్తుందని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖంగా ఉంటారని భక్తుల విశ్వాసం. భద్రాచలంలో ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవాలలో ప్రతినిత్యం వేల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు 29వ తేదీన తెప్పోత్సవం, 30వ తేదీన వైకుంఠ ద్వార దర్శనం ఘనంగా నిర్వహిస్తారు. రెవెన్యూ,పోలీస్, ఇతర శాఖల వారు ఈ పది రోజులుభక్తులకు ఇబ్బందులు లేకుండా తమబాధ్యతలు నిర్వర్తిస్తారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## క్రికెట్ టోర్నీ ప్రారంభించిన మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్






జగిత్యాల:- పట్టణంలోని పట్టణ ఫొటో , వీడియోగ్రాఫర్స్ డిజిటల్ ఫోటో క్రియేషన్స్, వీడియో మిక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రారంభించారు. క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈసందర్భంగా తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ..
క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమే అన్నారు. ఓటమి అనేది విజయానికి నాంది అన్నారు. ప్రతీ ఒక్కరూ స్నేహ బావాలను అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలన్నారు. ప్రతీ ఏటా ఇక్కడ క్రీ డలను నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న క్రీడలను అట్టహాసంగా పూర్తి చేయాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు జగిత్యాల జిల్లా ఫోటోగ్రాఫర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జగిత్యాల పట్టణ ఫొటో , వీడియోగ్రాఫర్స్ డిజిటల్ ఫోటో క్రియేషన్స్, వీడియో మిక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ, సభ్యులు, పాల్గొన్నారు.

# మన పిల్లలకు పోలియో చుక్కలు వేయిద్దా..
# వారికి బంగారు భవిష్యత్తు ని అందిద్దాం : చల్లా రాజారత్నం




**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, డిసెంబర్ 20**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నేడు (డిసెంబర్ 21న) జరిగే పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమంలో భాగంగా అప్పుడే పుట్టిన, 5 సంవత్సరాల ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయిద్దాం.
మన పిల్లలకు బంగారు భవిష్యత్తును అందిద్దాం అని మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి DFS జిమ్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ప్రారంభించిన ఎమ్మెల్యే






**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 20**
చింతలపూడి మండలం రేచర్ల వాటర్ దగ్గర (ఇండియన్ ఆయిల్ బంక్ దగ్గర్లో) DFS జిమ్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ,రిబ్బన్ కట్ చేసి, టాస్ వేసి ఘనంగా ప్రారంభించారు.
**ఈ సందర్భంగా** ఆయన బ్యాట్ పట్టి కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకే ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ఏఎంసీ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి మధుబాబు మండలం అధ్యక్షులు చింత విష్ణు తాట అప్పారావు సీతానగర్ చైర్మన్ ధర్మారావు సిట్లూరి ధర్మరాజు చల్లా బత్తుల అప్పల దొర కూటమి నాయకులు,కార్యకర్తలు,టోర్నమెంట్నిర్వాహకులు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కీ"శే"పాదర్తి ఆంజనేయులు జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 20**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతిశనివారం శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్న ప్రసాద భోజనాలకు ఈ వారం దాతలుగా కీర్తిశేషులు పాదర్తిఆంజనేయులుజ్ఞాపకార్థంభోజనాలకుసహకరించిన వారు ధర్మపత్ని అన్నపూర్ణమ్మ కుమారులు పాదర్తి శ్రీనివాసరావు ధర్మపత్ని జ్యోతి, పాదర్తి కోటేశ్వరరావు ధర్మపత్ని రమాదేవి మనవళ్లు లీలా శబరిష్, నిఖిల్ మనమరాలు కుసుమ కీర్తి, లక్ష్మీ సాయి ఆర్యవైశ్య భోజన హొటల్, అన్నపూర్ణ క్యాటరింగ్, కొండమోడు పిడుగురాళ్ల వారు సహకారం అందించారు,
ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, ఊటుకూరి వెంకాయమ్మ, సముద్రాల పద్మ, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, మద్దు హైమావతి, కజ్జం అరుణ, కజ్జం రామలక్ష్మి, ఆతుకూరి అంజని, ఊటుకూరి వాణి, గుండా మహేశ్వరి పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 20 ద్వారకాతిరుమల .**
గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో గోపాలపురం నియోజవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని , నియోజవర్గానికి మంచి అభివృద్ధి సంక్షేమం అందించాలని కోరారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే తో పాటు గోపాలపురం మండలం కి చెందిన పలువురు ప్రముఖ కూటమి నాయకులున్నారు .

# 22న చలోకడప కలెక్టరేట్ ను జయప్రదం చేయాలి
# -రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 20:**
ఈనెల 22వ తారీకు సోమవారం ఉదయం 10 గంటలకు కడప జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల్లో నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు చేయవలసిన ఏర్పాట్లను సమీక్షించేందుకు శనివారం సిద్ధవటం జేఏసీ నాయకులు బండారు రాజగోపాల్ , మాజీ ఎంఈఓ చలపాటి చంద్ర తదితర నాయకులతో చర్చించేందుకు సిద్ధవటం మండలం మాధవరం గ్రామంలో ఉన్న జేఏసీ శిబిరాన్ని రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య సందర్శించడం జరిగింది.
ఈ సందర్భంగా ఆయన జేఏసీ నాయకులతో మాట్లాడుతూ, కడప ఎల్ఐసి క్వార్టర్స్ వద్దన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నుంచి ర్యాలీగా ఒంటిమిట్ట సిద్ధపటం మండలాల నుంచి తరలివచ్చిన నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వెళ్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ రెండు మండలాల న్యాయమైన హక్కుల సాధనకు అన్ని సంఘాల వారు అన్ని వర్గాల వారు తమ సంఘీభావని తెలుపుతూ ముందుకు రావడం సంతోషమన్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రమైన కడపలో జరిగే కార్యక్రమానికి సంబంధించి పాంప్లెట్ ను కలిసి ఆయన విడుదల చేశారు.ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలకు చెందిన టిడిపి జనసేన బిజెపి నాయకులు తమతమ పూర్తిస్థాయి జన సమీకరణ కోసం గ్రామాల్లో పర్యటించడం చాలా శుభపరిణామం అని కొమర వెంకట నరసయ్య ఈ సందర్భంగా అన్నారు. ఉమ్మడి మండలాల ప్రయోజనాల కోసం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని అందరూ దిగ్విజయం చేయాలని ఆయన అభ్యర్థించారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- పల్స్ పోలియో అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే....**
**- సామాజిక బాధ్యతగా '21 పోలియో డే'ను విజయవంతం చేద్దాం:ఎమ్మెల్యే రాము**



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి .డిసెంబర్.20.**
పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుదామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా డిసెంబర్ 21 పోలియో డేను అందరం కలిసి విజయవంతం చేద్దాం అన్నారు.
21వ తేదీ ఆదివారం పోలియో డే సందర్భంగా... గుడివాడ పట్టణంలో నిర్వహించిన పోలియో వ్యాక్సినేషన్ అవగాహన ర్యాలీను ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ఏజికే స్కూల్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు.
ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్, నెహ్రూ చౌక్ మీదుగా న్యూ మున్సిపల్ కార్యాలయ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో.ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు.
పోలియోపై విజయం సాధిద్దామంటూ ర్యాలీలో నినాదాలు చేశారు.
నిర్లక్ష్యానికి తావు లేకుండా తల్లిదండ్రులు ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో వ్యాక్సినేషన్ వేయించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.
గుడివాడ పట్టణంలో 60బూత్ యాక్సిలేషన్ బూతులు ఏర్పాటు చేశామని...నియోజకవర్గ వ్యాప్తంగ వ్యాక్సినేషన్ విజయవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు.
పోలియోపై నిరంతర విజయం పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పోలియో డే కార్యక్రమాలను మనందరం కలిసి విజయవంతం చేద్దామనిఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.
అధికారులతో పాటుగా, కూటమి శ్రేణులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పించి చిన్నారులందరికీ పోలియో వ్యాక్సినేషన్ అందేలా కృషి చేయాలన్నారు.
ర్యాలీలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం,కమిషనర్ ఎస్. మనోహర్, తాసిల్దార్ కుమార్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడడ నాగరాజు, బొంబాయి శీను, ప్రభుత్వ వైద్యులు శ్వేత, సురేష్, టిడిపి నాయకులు గోకవరపు సునీల్,కంచర్ల సుధాకర్,నాగరాజు ఇమ్మానుయేలు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడిలో (50) లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 20**
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , డీపీవు ఏలూరు జిల్లా.ఆవులయ్య ఆదేశాలు ప్రకారము ,ESTF ఏలూరు, భీమడోలు స్టేషన్ ,చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి ఎక్సైజ్ నేరములు కొరకు చింతలపూడి మండలం, తలార్లపల్లి గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు చేయగా దేశావతు సత్యవతి కు సంబంధించిన (50) లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది!
అలాగే నాగిరెడ్డిగూడెం గ్రామము లో ఉన్న హయగ్రీవ జూనియర్ కాలేజీ లో హాజరు గా ఉన్న కాలేజీ ప్రిన్సిపాల్, స్టూడెంట్స్ మరియు లయన్స్ క్లబ్ మెంబెర్స్ ఆధ్వర్యం లో డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా , మాదగ ద్రవ్యాలకు దూరముగా ఉండాలని అవగాహన సదస్సు నిర్వహించడమైనది!
అలాగే చింతలపూడి మండలం కంచనగూడెం గ్రామము లో నాటు సారాయి వ్యాపారము చేసి మానివేసిన కారణంగా ప్రభుత్వం నుండి ఉన్నతి లోన్ మంజూరు కావడంతో చింతలపూడి తహసీల్దార్ ప్రముద్వర , ఏపీఎం కమల , ఎక్సైజ్ సి. ఐ పి.అశోక్, ఎస్.ఐ.అబ్దుల్ ఖలీల్ ఇతర సిబ్బంది అందరూ సంయుక్తంగా కలిసి ఆ మహిళ ను అభినందించడమైనది!
ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.లుఅబ్దుల్ఖలీల్,జె.జగ్గారావుమరియుసిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ సి.ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!

# జనవరి 23, 24 ,25 తేదీలలో కడపలో భారీ ఇస్తిమా సభలు జయప్రదం చేయాలి
# నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 20:**
ఒంటిమిట్ట లోని మలకాటుపల్లి క్రాస్ లో వెలసిన నూరుల్లా ట్రస్ట్ నందు శనివారం నాడు. నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్ యధావిధిగా పింఛన్ కార్యక్రమం నిర్వహించారు .
జనవరి 23 నుంచి 25 వరకు కడప లో ఇస్తిమా సభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు
ఇరుగు పొరుగుకు చేతనైన సహాయం చేయాలి
మానవత్వాన్ని కలిగి ధర్మాన్ని ఆచరించాలి
దానధర్మాలు చేస్తే సంపద మరింత వృద్ధి అవుతుంది
జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ఛైర్మెన్ డా.క్వారీ అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఇస్తిమాసమావేశాలు వచ్చే జనవరి 23,24,25 వ తేదీలలో కడప నగరం సమీపంలోని కొప్పర్తి లో నిర్వహిస్తున్నట్లు జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మెన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ తెలిపారు.శనివారం నూరాబాద్ లోని మదరసా జామియా నూరుల్ ఇస్లాం ఆవరణలో పేదలకు ఆర్థిక సహాయం, ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కడప లో నిర్వహిస్తున్న దీని ఇస్తిమాకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్ని జిల్లాల నుంచి సుమారు 5 నుంచి 10 లక్షల మంది తరలి వస్తారని అంచనా ఉందన్నారు. ఇప్పటికే స్థలం చదును చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చురుగ్గా కొనసాగు తున్నా యన్నారు. దైవ మార్గంలో నడిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఇజ్తిమా కు డిల్లీ , హైదరాబాద్ నుంచి మత పెద్దలు వస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఇస్తిమాకు రావచ్చని, దైవ సందేశాన్ని వినవచ్చని తెలిపారు.
మానవులు మానవత్వంతోజీవించాలని,సృష్టికర్తను ప్రార్థించాలని తెలిపారు. తమ ఇరుగుపొరుగు వారి పట్లసానుకూలదృక్పథంతో ఉండాలని సూచించారు. దానధర్మాలు ఎక్కువగా చేస్తే సంపద ఏమాత్రం తరిగిపోదని.. దేవుడు అలాంటి వారికి మరింత సంపదను ఇస్తాడన్నారు. అల్లా కృపతో జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ద్వారా పేదలకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తున్నామని వివరించారు.ప్రతిఒక్కరుమానవత్వంతోజీవించాలని, ధర్మ మార్గంలో నడవాలని హితవు పలికారు. సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తే, పేదల ఆకలి తీర్చడంతో పాటు అభాగ్యులను ఆదుకున్న వారము అవుతామని ఆయన వివరించారు.. ప్రతి ఒక్కరిలోనూ భక్తి భావం పెంపొందాలని అప్పుడే మానవజాతి అంతా సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. మన కడపలో భారీ స్థాయిలో ఇస్తిమా నిర్వహించడం మనందరికీ ఎంతో గర్వకారణమని తెలిపారు. షేక్ హర్షిత్ మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడ గాని వృద్ధులు వికలాంగులకు పింఛన్లు ఇమామ్ మౌజర్లు కు ఆర్థిక సాయం అందించలేదన్నారు
ఈ కార్యక్రమంలో ప్రజలు,దివ్యాంగులు,ఇమామ్ లు,మౌజన్లు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రామాలయంలో ధనుర్మాస తిరుప్పావై ప్రవచనాలు



**ఒంటిమిట్ట ,**
**జనసముద్రంన్యూస్, డిసెంబర్ 20,**
తిరుమల తిరుపతి దేవస్థానములో ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి యొక్క దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొనిఆఅండాలమ్మవారి రచించినటువంటి 30 పాశు రములు లో రోజుకు ఒక పాశురం చొప్పున ఆ యొక్క అర్థాన్ని దాని వివరాలు తెలియజేసినటువంటి తిరుప్పావై ప్రవచనాలు లను శ్రీ కోదండ రామాలయం ప్రధాన అర్చకులు వీణ రాఘవాచార్యులు వివరించారు.
కార్యక్రమంలో ఇవాళ అయిదవ పాశురం లో అమ్మవారు తన యొక్క వ్రతం కోసం ఈ విధంగా వరుణ్ణి వేడుకుంటుంది సమస్త ప్రకృతికి ఆధారమైనటువంటి పంచభూతాలలో ఒకరైన వరుణ దేవుడిని ఈ విధంగా వానకురవమని
రాములవారు బాణాలు వేసినట్టుగా అంత సమిష్టిగా వాన కురవాలని వామనావతారంలో స్వామివారి పాదం మోపిగా నీలి మేఘూకు ఏర్పడిందో అంతటి నీళి మేఘం ఏర్పడమని అలా స్వామివారి యొక్క దశావతారాలతో పోల్చుకుంటూ వరుణ్ణి ఈ పాశురంతో అమ్మవారు వేడుకుంటుంది అందరి విశేషమైనటువంటి పాశురము ఎవరైతే పటిస్తారో అట్టివారికి ఆ శ్రీమన్నారాయణ యొక్క అనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది జైశ్రీరామ్

# చిన్నచిన్న ఆలోచనలు ఒక్కో సందర్భంలో అభివృద్ధికి బాటలో వేస్తాయి : సీఎం చంద్రబాబు నాయుడు



**జనసముద్రంన్యూస్, డిసెంబర్ 20**
చిన్న చిన్న ఆలోచనలు ఒక్కో సందర్భంలో అభివృద్ధికి బాటలు వేస్తాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా సీఎం పరిశీలించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని తాళ్లపాలెం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రారంభిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ముచ్చటించారు.

# ఘనంగా వినియోగదారుల దినోత్సవం.



కుందుర్పి డిసెంబర్ 20,జనసముద్రం న్యూస్:
జాతీయవినియోగదారులదినోత్సవ వారోత్సవాలు. ఆన్లైన్ లావాదేవీలు పై జగ్రత్త వహించాలి రాష్ట్ర వినియోగ, సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి డిసెంబర్ 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు "జాతీయ వినియోగదారుల హక్కులపరిరక్షణదినోత్సవవారోత్సవాలసందర్భం గా ఈ సంవత్సరం తీమ్ "వినియోగదారుల డిజిటల్ న్యాయపరిపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం డిజిటల్ ఈ ఫైలింగ్ కు డిజిటల్ సౌలభ్యం "అన్న అంశం పై జరుగుతుంది అని రోజు స్థానిక కంబదూరు ప్రభుత్వజూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ వి. వి. శ్రీ వల్లి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986పై విశ్రుత మైన అవగాహన, మరల ఈ చట్టం సవరణ 2019ను కూడా ప్రచారం వినియోగదారుడు తీసుకొన్న వస్తువులు , నాణ్యతలోపం, ఎక్సపైరీ, మ్యాన్ఫాక్చర్ తేదీ, నిర్ణిత ధర, విటన్నీటి పై జాగ్రత్త లు, కొన్న వస్తువులకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలిని అని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరిసమావేశంలో ఈ విషయాలు వివరించారు,
ఈ సమావేశంలో జూనియర్ కళాశాల లెక్చరర్స్ రూపకళ, సావిత్రి, భాగ్యలక్ష్మి,జిల్లా వినియోగదారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, బోధనేతర సిబ్బంది నసీమ, వన్నూరస్వామితదితరులు పాల్గొన్నరు,
ఈ వినియోగదారుల చట్టం ఓ వజ్రా యుదం అని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని సూచించారు.

# రహదారుల నిర్మాణానికి రూ.10.18 కోట్లు నిధులు మంజూరు.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 20 ద్వారకాతిరుమల.
గ్రామ పంచాయతీల రూపురేఖలు మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పాలనాపరమైన సంస్కరణలతో పల్లెలు అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నాయి. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ చొరవతో ద్వారకా తిరుమల మండలంలో " సాస్కి" నిధులతో 2 ప్రధాన రహదారులు నిర్మాణానికి రూ.10 కోట్ల 18 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి .
తిమ్మాపురం నుంచి వీరిశెట్టి గూడెం రోడ్ వరకు 6.4 కి.మి తారు రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 58 లక్షలు.
గొల్లగూడెం నుంచి మరంపల్లి వరకు 10.2 కి .మి తారు రోడ్డు నిర్మాణానికి రూ.6 కోట్ల 60 లక్షలు
నిధులు మంజూరు చేసినట్లు పంచాయతీరాజ్ ఈ ఈ కె. శ్రీను తెలిపారు. వీటి అంచనాల తయారీ కోసం శనివారం రోడ్లను స్థానిక నాయకులు తో కలిసి పర్యవేక్షించారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ ,దేవరపల్లి వీరస్వామి చౌదరి , సొసైటీ చైర్మన్ లు బొబ్బ రాము, మాసిరెడ్డి హరిబాబు ,మండల పార్టీ నాయకులు నాదెళ్ల వేణు , పాకాలపాటి మాణిక్యాలరావు ,గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ సత్యనారాయణ , ప్రాజెక్ట్ ఏఈలు,మండల ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వర రావు తదితరులున్నారు.

# లింగపాలెంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో "
# ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్-ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్,





జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 20:
చింతలపూడి జోన్ ఆధ్వర్యంలో, నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ పోటీల్లో లింగపాలెం చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, గెలుపొంది, విజయకేతనం ఎగురవేసారు. ఈ పోటీల్లో, పరుగు పందెం, లాంగ్ జంప్, కబడ్డీ, ఖో-ఖో, చెస్,తదితర క్రీడలలో గెలుపొందిన విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ చిట్టిబొమ్మ. విజయలక్ష్మి మరియు అప్పుస్మా స్పోర్ట్స్ కన్వీనర్ ఐ.ఎమ్. జేవియర్, అప్పుస్మా చింతలపూడి జోన్ ట్రెజరర్ పి.చక్రధరరావు, అప్పుస్మా జిల్లా జాయింట్ సెక్రెటరీ బి.సాగర్,ల చేతుల మీదుగా పథకాలు మరియు ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, "గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెరుగుతాయి" అని అన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.
అలాగే ముందు జరగబోయే పోటీలకు ఇప్పటి నుండే సన్నద్ధం కావాలని, తెలిపారు. బహుమతులు ప్రధానం చేసిన అతిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ విజయలక్ష్మి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో
# భాగంగా మాచర్ల లో జరిగిన ర్యాలీ





జనసముద్రంన్యూస్ , మాచర్ల, డిసెంబర్ 20:
స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు " పునరుత్పాదక శక్తి మరియు పర్యావరణహిత వ్యాపారాలు "అనే అంశం పై శనివారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్క్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ రాఘువేంద్ర, పి. గౌతమి, ఎన్విరాన్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ పాల్గొని ప్రజలకు పర్యావరణ అవకాశాలు మరియు స్థిరమైన లక్ష్యాలతో వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు తోడ్పడడం వంటి అంశాల గురించి మరియు స్వచ్ఛత మరియు ప్లాస్టిక్ సంచుల వాడకం వలన కలిగే హాని గురించి, పర్యావరణ కాలుష్యం గురించి మరియు పునరుత్పాదక శక్తి వల్ల మనం ఏ విధంగా లబ్ధి పొందవచ్చునో వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుని బాధ్యత అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆపాది ప్రాంతాల సర్వే పథకం పై శిక్షణ.



జనసముద్రం వీరవల్లి డిసెంబర్ 20
వీరబల్లి మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశ భవనంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామ ఆబాది ప్రాంతాల సర్వే పథకం గురించి శనివారం పంచాయ తీ కార్యదర్శులు, గ్రామ సర్వేయర్ లు, గ్రామ రెవిన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు మరియు డిజిటల్ అసిస్టెంట్స్ కు ఎంపీడీఓ గౌస్ భాషా మరియు డిప్యుటీ ఎంపీడీఓ జ్యోతీశ్వర రాజు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ శిక్షణా శిబిరం లో డిప్యుటీ ఎంపీడీఓ జ్యోతీశ్వర రాజు మాట్లాడుతూ డ్రోన్ సర్వే, జియో మ్యాపింగ్ ద్వారా గ్రామంలో ఇళ్లున్న ప్రాంతాల్ని కొలిచి, ప్రతి ఇంటిస్థలానికి స్పష్టమైన బౌండరీలతో మ్యాప్ తయారు చేస్తారని,ఆ సర్వే ఆధారంగా ప్రతి యజమానికి ప్రాపర్టీ కార్డు ఇస్తారని,ఇది లీగల్ యాజమాన్య పత్రం లా పనిచేస్తుందని,ప్రజలకు లాభాలుఇల్లు-స్థలం మీద యాజమాన్యం క్లియర్‌గా రికార్డుల్లో ఉంటుందంతో తగాదాలు, కోర్టు కేసులు తగ్గుతాయని, ప్రాపర్టీ కార్డు ఉండడం వల్ల ఆస్తిని బాంధకంగా పెట్టుకుని బ్యాంకుల నుంచి లోన్లు తీసుకోవడం సులువవుతుందని తెలిపారు.
సర్వే జరిగే గ్రామంలో స్వామిత్వ పథకం ద్వారా డ్రోన్ సర్వే చేసి, ప్రతి ఇంటికి ప్రాపర్టీ కార్డు ఇచ్చి, ప్రజల ఆస్తి హక్కులను స్పష్టం చేయబోతున్నారుబీ దీంతో తగాదాలు తగ్గి, లోన్లు, పన్నుల వ్యవస్థ, గ్రామ ప్లానింగ్ సులభమవుతుందని తెలియచేసారు.

# శాంతిస్వరూప, కరుణామూర్తి ఆ యేసుక్రీస్తు..!
# సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రంన్యూస్, మాచర్ల , డిసెంబర్ 20:
శాంతిస్వరూప, కరుణామూర్తి ఏసుక్రీస్తు అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు పట్టణంలోని వివిఎన్‌గార్డెన్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి, ఆయన తనయుడు గౌతమ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ముందుగా ఎమ్మెల్యేకు క్రైస్తవ సోదరులు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఫాస్టర్స్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, వేలాదిమంది క్రీస్తు విశ్వాసకులు నడుమ క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. అనంతరం సంఘ కాపరులకు నూతన వస్త్రాలను బహుకరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
ప్రపంచంలో శాంతి స్థాపనకు క్రీస్తు ఎంచుకున్న మార్గాన్నిప్రతిఒక్కరూ అనుసరించాలని సూచించారు.



క్రీస్తు ఆశీర్వాదంతోనే తాను మాచర్లలో ఎమ్మెల్యేగా విజయం సాధించానని, మీరందరూ కలిసికట్టుగా తన గెలుపు కోసం పని చేశారని గుర్తు చేశారు. త్వరలో క్రైస్తవులందరికీ ప్రత్యేక నివాస స్థలాలతో కాలనీలు, నూతన చర్చిల నిర్మాణానికి ప్రత్యేక



స్థలాలను కేటాయిస్తామని హామీ ఇచ్చారు.
చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పి, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని క్రైస్తవ సంఘాల ఫాస్టర్లు, క్రైస్తవ సోదరులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సుకు సైడ్ ఇస్తూ ట్రాక్టర్ బోల్తా

- ఘటన స్థలంలోనే ఒకరి మృతి..
- మరొకరికి తీవ్ర గాయాలు

అర్ధవీడు డిసెంబర్ 20 (జన సముద్రం న్యూస్)
ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం గన్నేపల్లి గ్రామ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వెనుక నుంచి వస్తున్న బస్సుకు సైడ్ ఇచ్చే క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ముత్యాల శ్రీను (44) అనే వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.
అదే ట్రాక్టర్‌లో ఉన్న కుమార్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, అతడిని చికిత్స నిమిత్తం కంభం



ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
కడప జిల్లా బద్వేల్ నుంచి బోర్ రిపేరీ పనుల నిమిత్తం ట్రాక్టర్‌లో అర్ధవీడు మండలం యాచవరం గ్రామానికి వచ్చి, పనులు పూర్తిచేసుకుని తిరుగు



ప్రయాణంలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రామరాజు కాటన్ వస్త్ర దుకాణంను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామరాజు కాటన్ వస్త్ర దుకాణంను ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు
చిర్రి బాలరాజు జంగారెడ్డిగూడెం పట్టణంలో నూతనంగా ప్రారంభమైన రామరాజు కాటన్ వస్త్ర దుకాణాన్ని శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాన్ని సందర్శించి వస్త్రాల నాణ్యతను పరిశీలించారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,**
"స్థానికంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రారంభం



కావడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే ప్రజలకు నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులోకి వస్తాయి" అని తెలిపారు. రామరాజు కాటన్ వస్త్ర



దుకాణం విజయవంతంగా అభివృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే చిర్రి

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
పెరవలి మండలంలోని అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ పనులకు శంకుస్థాపన చేయుటకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు ఆర్‌డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా స్వాగతం పలికారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,**
గ్రామీణ ప్రాంతాలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించడంలో అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.

# నేత్రపర్వంగా శ్రీనివాసుని గ్రామోత్సవం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 20 ద్వారకాతిరుమల.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని నాల్గవ రోజు శ్రీవారి తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. శనివారం ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు .



అనంతరం పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం స్వామి అమ్మవార్లను ధనుర్మాస మండపంలో కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..
cell :9494184136